తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
09 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



# గ్రామాల్లో బెల్టు దందా జోరు..

## మద్యం ఏరులై పారుతోంది!

- తెల్లవారుజామునే మద్యం విక్రయాలు.. క్వాటర్‌పై రూ.40 అదనం వసూలు
- చాయ్ హోటల్స్‌లో సాయంత్రం 'సెటప్' వ్యాపారం.. రూములు ఏర్పాటు
- యువత మద్యానికి బానిసలు.. చెడు మార్గాల్లోకి మళ్లిపోతున్నారు
- ఎక్సైజ్ అధికారులు తెలిసి కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారు

వార్తా మెయిన్ పేజీలో

# కాంగ్రెస్‌కు భారీ మద్దతు..

**రామగుండం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జనసంద్రంలా తరలివచ్చిన ప్రజలు..**



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజక వర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఓల్డ్ అశోక్ సెంటర్ ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించిన భారీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జనసంద్రంలా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఐఎన్‌టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఘన విజయం సాధించాలని ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధిని ప్రజల వద్దకే తీసుకువస్తోందని అన్నారు. జరుగుతున్న అభివృద్ధికి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరోసారి స్పష్టంగా చూపించిందని నాయకులు పేర్కొన్నారు.

# వామ్మో పెద్దపులి..

వార్తా మెయిన్ పేజీలో

- చిగురుమామిడి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అటవీ శాఖ
- భయంతో వణుకుతున్న జనం



# గంగపుత్ర నూతన కార్యవర్గం ఎన్నిక

**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండల కేంద్రంలో గంగపుత్ర నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కూర బాబు, ఉపాధ్యక్షుడిగా ముదారి నర్సయ్య కోశాధికారి కొమ్మ కాశిరాజాంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కూర బాబు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ముదారి శ్రీనివాస్, కూర పోచయ్య, మంగలిపెల్లి సత్తయ్య, కూర ప్రభాకర్, కూర రాజు కూరశెట్టి సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# రైతులకు లోటు లేకుండా ఎరువులు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 8 (జనం సాక్షి)**తెలంగాణ రైతులకు ఎటువంటి లోటు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేపట్టిందని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. లోక్‌సభలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం టోకెన్ విధానం ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమాచారం అందించిందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువుల పంపిణీలో ఇబ్బందులను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను రూపొందించిందన్నారు. ఈ యాప్ ద్వారా అన్నదాతలు ఎక్కడికి వెళ్లకుండా ఇంటి నుంచే ఎరువులను ముందుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు అందించే ఎరువులపై కేంద్రం 2024-25లో రూ.1.77 లక్షల కోట్ల సబ్సిడీ భరించినట్లు వెల్లడించారు.

# హోలీ పండుగపై చంద్రగ్రహణం ప్రభావం



**ముస్తాబాద్ ఫిబ్రవరి 8 (జనం సాక్షి)**హోలీ దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది.దీనికి ప్రధాన కారణం మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా, కామ దహనం, హోలీ తేదీల విషయ ంలో భిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.చంద్రగ్రహణం మరియు సూతక కాలం కారణంగా మార్చి 3న రంగుల పండుగ నిర్వహించడం శాస్త్రపరంగా సముచితం కాదని పండితులు చెబుతున్నారు. అందుకే దేశవ్యాప్తంగా మార్చి 4, (చైత్ర కృష్ణ పక్ష ప్రతిపద)న హోలీ జరుపుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ప్రభుత్వం ఇంకా ఏలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



**జనం సాక్షి రాయికల్** :రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన వృద్ధా దంపతుల ఏకైక కొడుకు ఇటీవల వాహన ప్రమాదంలో మరణించగా వారు పూర్తిగా అనాథలుగా మారారు రెక్కాడితే గాని డొక్కా నిండని కుటుంబనీ జగదీశ్వర్ నిత్యావసర సరుకులు బియ్యం నూనె పప్పు తదితర సామాగ్రిని అందించారు.ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింత మంది ముందుకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వాసరి రవి,సయ్యద్ రసూల్, పడాల రమేష్, బాపురావు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలి



**మంథని, (జనంసాక్షి)** : మంథని పట్టణ అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కోరారు. మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పలు వార్డుల్లో శ్రీనుబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే మంథని పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించారు.

# శ్రీను బాబును కలిసిన కమాన్ పూర్ సర్పంచ్



**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యానారాయణ గౌడ్ ఆదివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబును మంథనిలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు కమాన్ పూర్ సర్పంచ్ గా గెలుపొందిన సత్యనారాయణ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అండ




**మేడిపల్లి,ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలం, కట్లకుంట గ్రామానికి చెందినబోండ్ల ముత్తమ్మ రాములు కుటుంబం ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలోతమ గుడిసెతో పాటు జీవనానికి అవసరమైన సమస్తాన్ని కోల్పోయినిస్సహాయ స్థితిలో నిలిచిపోయారు.ఈ హృదయ విదారక పరిస్థితిని తెలుసుకున్నలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్లమానవత్వంతో స్పందించి,లయన్స్ క్లబ్ సభ్యుడు గుంటుక చంద్ర ప్రకాష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని,ఈ బాధిత కుటుంబానికి అండగా నిలిచిందిఈరోజు కట్లకుంట గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమ ంలో రూ. 10,000/- నగదు,25 కిలోల బియ్యం వంట సామగ్రి, దుప్పట్లు, చీర బట్టలు,బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది .లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ,"గూడు చెదిరిన కుటుంబానికి మళ్లీ ఆశ కలిగించడమే మా సేవా సంకల్పం అని,మన చిన్న సహాయం ఒక కుటుంబానికి కొత్త జీవితం ఇవ్వగలదు అని తెలిపారు.సేవ, సానుభూతి, మానవత్వమే లక్ష్యంగాఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామనిలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి, కోశాధికారి లయన్ నల్ల గంగాధర్, జోన్ చైర్మన్ లయన్ గంద్ర అజయేందర్ రావు, డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్లు లయన్ చాప కిషోర్,లయన్ పోతని ప్రవీణ్,లయన్ మంచాల జగన్, సభ్యులు లయన్ పిడుగు గుణాకర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



## ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (జనంసాక్షి)**ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని ,సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా 4,18,16 వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, వేములవాడలో నేను ఎమ్మెల్యేగా ఉన్నానన్నారు.పట్టణంతో పాటు,రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.అభివృద్ధినీ అడ్డుకునే వారిని గెలిపిస్తారా..? అభివృద్ధి చేసే మేము నిలబెట్టే అభ్యర్థులను గెలిపిస్తారా ఒక్క సారి ఓటర్లు ఆలోచన చేయండన్నారు.గతంలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారన్నారు.గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ అభివృద్ధిని విస్మరించారన్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉన్న,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించల న్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలానికి చెందిన బిఆరెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మదాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ఎక్కేటి అనంత రెడ్డి లు ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వారితో పాటు రెడ్డి సంఘము మాజీ అధ్యక్షులు ఎంఎస్ రెడ్డి, రామడుగు మారుతీ, రాదంటి శంకర్ లు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం చాలా సంతోషకరమన్నారు. మంథని పట్టణం తో పాటు మంథని నియోజకవర్గం అభివృద్ధి కోరకు వారు ముందుకు రావడం శుభసూచకమన్నారు. పేద బడుగు బలహీన,మైనారిటీ వర్గాల అభివృద్ధి కొరకు వారి అనుభవంతో పాటు సలహాలు సూచనలు తీసుకుంటూ రానున్న రోజుల్లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళతామని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆలయ ఫౌండేషన్ చేయూత



**వీణవంక ఫిబ్రవరి 8 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని పల్బాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వేముల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు చెక్కును ఆదివారం అందించడం జరిగింది.గత పది సంవత్సరాల నుండి ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,వరంగల్, జిల్లాలలో విద్యా వైద్యం ఉపాధి రంగాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము తలసీమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను వికలాంగుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి జైపూర్ ఫుట్ ను పెట్టించడం లాంటిది జరుగుతుందని అన్నారు.ఉచిత ఐ క్యాంపులను నిర్వహించడం జరుగుతుంది మధ్యప్రదేశ్,రాష్ట్రంలో ఉండి జన్మభూమికై మమకారం చూపిస్తున్నటువంటి ఐఏఎస్ నరహరి కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్,అందె కుమార్,నామని విజేందర్,ఉత్తమ రైతు నామని అన్నారావు తోపాటు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్విని హాస్పిటల్ ఆధ్వర్యంలోమా వృద్ధాశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### బిహాజరైన డాక్టర్ అభినయ గోవర్ధన్ సింధు



**గంభీరావుపేట ఫిబ్రవరి 08(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మా అనాథ వృద్ధాశ్రమంలో అశ్విని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా మా అనాథ వృద్ధాశ్రమం అధ్యాపకులు మాజీ జెడ్పిటిసి నరస గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలందరికీ కూడా నిస్వార్థంగా పేద ప్రజలకు అండగా అందరికి ఆరోగ్యాన్ని ఇవ్వడానికి తమ జీవితాన్ని పల్లె ప్రాంతంలో వైద్య సేవలకు అంకితం చేసి గత 40 సంవత్సరాల పైబడి వైద్య సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ జి సత్యనారాయణ స్వామి జన్మదిన సందర్భంగా వారి ఈ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులు అందరికి కూడా వారి కుమారుడు డాక్టర్అభినయ్ సార్ వారి సతీమణి అశ్విని హాస్పిటల్ బృందం వచ్చి వృద్ధులందరికీ రకరకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి వైద్య సలహాలు ఇవ్వడమే కాకుండా వారికి ధైర్యాన్ని కలిగించి వారి మనసులో ఆరోగ్యం గురించి ఏమైనా ఆందోళన లేకుండా వారికి మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో అశ్విని హాస్పిటల్ డాక్టర్ అభినయ్, సింధు దంపతులు, మా అనాథ వృద్ధాశ్రమ అధ్యాపకులు నర్సాగౌడ్, అశ్విని హాస్పిటల్ బృందం, పాల్గొన్నారు.

## పేదలకు అందని చింతకుంట మీ సేవ కేంద్రం సేవలు



**కథలాపూర్, ఫిబ్రవరి 8(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలోని మీసేవ కేంద్రం సూచనప్రాయంగా తీసుకొని అట్టి మీసేవ సాఫ్ట్వేరు వేరే లాప్టాప్ లో అప్లోడ్ చేసుకొని సదరు వ్యక్తి మీ సేవ ఓనరు కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మిత్రలో విధులు నిర్వహిస్తూ అక్కడే ఏదో ఒకటి రికార్డ్ కొరకు లోడ్ చేస్తున్నారు తప్ప ఏ రోజు కూడా చింతకుంటలో మీసేవ ఓపెన్ చేసినటువంటి పాపాన పోలేదు అట్టి మీసేవపై ఆర్డిఓ కి యువకులు కంప్లీట్ చేయగా విచారణ నిమిత్తం కథలాపూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు చింతకుంట రెవెన్యూ ఆఫీసర్ వచ్చి చూడగా ఆ మీసేవ ఎప్పటిలాగే తాళం వేసి ఉన్నది ఎందుకు తాళం వేసినవంటే సమాధానం లేదు ఎందుకంటే శ్రీనివాస్ హాస్పిటల్లో డ్యూటీ చేస్తాడు కాబట్టి ఈ మీసేవ అనేది నిరుద్యోగులకు ఉపయోగపడేది కాబట్టి అతనికి ఉద్యోగం ఉంది కాబట్టి అతని నుండి తొలగించి ఇతరులకు యువకులకు ఉపాధిని కల్పించాలని రెవెన్యూ డిపార్ట్మెంట్ ను కలెక్టర్ ని గ్రామ యువకులు కోరినారు. ఈ సందర్భంగా సోమ ప్రవీణ్ మాట్లాడుతూ అతనికి ఉపాధి ఉంది కాబట్టి ఇతర ఉపాధి లేని యువకులకు సాయంగా ఉంటాది కనుక ఇట్టి పని చేయని మీ సేవను రద్దు చేస్తూ ఉద్యోగం లేని యువకులకు మీసేవ కేటాయించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా మీసేవ నిర్వహించడం లేదని దీంతో ధృవీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మీ సేవను కొనసాగించడం లేదని అన్నారు ఆర్ ఐ.రవీందర్ స్థానికంగా విచారణ చేశారు నివేదికను ఆర్డీవోకు అందించాను అన్నారు మీ సేవ రద్దు చేసిన వృద్ధులకు ఇవ్వాలని కోరారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ



### ఎమ్మెల్యే అది శ్రీను చోరువతో 30 లక్షలు నిధులు మంజూరు

### ప్రత్యేక ధనియావాదాలు తెలిపిన మహిళ సంఘ సభ్యులు

కథలాపూర్, ఫిబ్రవరి 8(జనం సాక్షి)కథలాపూర్ మండలంలోని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో రెండో విడుతలో సిరికొండ గ్రామానికి మూడు వి ఓ. మహిళాసంఘం బిల్డింగులు విలువ 30 లక్షలుమంజూరు కావడంతోమహిళా సంఘం బిల్డింగుల కు ఆదివారం రోజు న భూమి పూజ ముగ్గు పోయడం మార్కింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా సంఘల సభ్యులు బిల్డింగులు మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచి ముదాం రవీందర్ మరియు ఉపసర్పంచ చిట్కూరి పెద్ద మల్లయ్య, ఏఎంసి డైరెక్టర్ ఎండి హాఫీస్ పంచాయతీ సెక్రెటరి నర్సరెడ్డి వార్డ్ మెంబర్స్ పొన్నం సుగంధ చిన్న గౌడ్ గుంట మహేష్ పాలెపు హరీష్ ,వీ డి సి చైర్మన్ కిషన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మ్యాదరవేణి రాజు , ఎండి ముబీన్ రేహాన్ గుంట మహేశ్ ముంజ జలెందర్ గౌడ్ శంగర్ గౌడ్ ద్యావతి గంగాధర్ అల్లే రాందాస్ నిలి భుమరెడ్డి పష్టం సురేష్ దోప్పాల రాజన్న మారిశెట్టి మల్లేష్ బూర్గుల నవీన్ వెలుముల నవీన్ పిట్టల నరేష్ కేశవేణి మహేష్ బుధగడ్డ రాములు గుండేటి రమేష్ లలిత సూర్యనారాయణ సాదుల లయశ్రీ వివో అధ్యక్షులు ముంజ లతపడగంటి ఉష చెట్టుపల్లి నాగేశ్వరిదుప్పల లావణ్య మాధవి నాగరాణి స్వరూప మహిళలు సంఘ సభ్యులు వి వో ఏ లు , గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా కటకం మృత్యుంజయం



**గంభీరావుపేట, ఫిబ్రవరి 08 (జనం సాక్షి):**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ కమిటీ ।చైర్మన్ గా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం ని నియమిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ ।వ్యవహారాల ఇన్చార్జ్ ।మీనాక్షి నటరాజన్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రానికి చెందిన కటకం మృత్యుంజయం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టనున్నారు దీనికి గాను మృత్యుంజయం ధన్యవాదాలు తెలియజేశారు.

## మంథని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యరులు 1వ, వార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య, 2వ వార్డు అభ్యర్థి నూకల కమల్, 9వ మారుపాక నిహారిక, 13వ ఎల్లంకి వంశీ వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మా ట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చి న వెంటనే పట్టణ అభివృద్ధికి చాలా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను నడుస్తు న్నా యని, రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకొని మంథని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## మానవత్వం చాటుకున్న శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు మానవత్వం చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని గంగపూరీ సమీపంలో మంథని నుంచి సిద్ధపల్లి వైపు సిమెంట్ బ్రిక్స్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలో పడిపోయింది. ఈ ప్రమాద సమయంలో అదే మార్గంలో వెళ్తున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వెంటనే స్పందించి అక్కడ ఆగారు. పోలీస్ అధికారుల సమన్వయం చేసుకుని జెసిబి ను తెప్పించి, ట్రాక్టర్ కింద ఇరుక్కున్న లేబర్‌ను క్షేమంగా బయటకు తీయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా మంథని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ తో ఫోన్ లో మాట్లాడి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

## కంఫర్ట్ విద్యార్థుల విహార యాత్ర



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు వైజ్ఞానిక జ్ఞానాన్ని పెంపొందించడానికి విహారయాత్ర లో భాగంగా కాకతీయులు పరిపాలించిన ఓరుగల్లు నేటి వరంగల్ పట్టణాన్ని సందర్శించడం జరిగింది. విహారయాత్ర లో భాగంగా కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు నిర్మించిన వెయ్యి స్తంభాల దేవాలయాన్ని, చాళుక్యులు నిర్మించిన శక్తి పీఠం భద్రకాళి దేవాలయాన్ని , గణపతి దేవుడు, ప్రతాపరుద్రుడు, రాణి రుద్రమ దేవి నిర్మించిన అద్భుత శిల సంపదతో నిర్మించిన వరంగల్ కోటను , జూలాజికల్ పార్క్, క్రొత్త హంగులతో నిర్మించిన సుందరమైన మినీ ట్యాంక్ బండ్ ని సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు గత చరిత్ర , రాజుల పాలన, యుద్దాలు, అద్భుత దేవాలయ నిర్మాణాలు, గురించి వివరించడం జరిగింది. పిల్లలు ఎంతో ఉత్సాహంతో అన్ని విషయాలను తీసుకోవడం జరిగింది. ఈ విహార యాత్రలో పాఠ శాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, సౌమ్య ఉపాధ్యాయులు లైశెట్టి కుమార్, శిరీష, చంద్రలేఖ, షరణ్యలు పాల్గొన్నారు.

## ముస్తఫా నగర్‌లో నల్ల పోచమ్మకు ఘనంగా బోనాలు



**గంగారావుపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఆదివారం రోజు మాల కుల సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మకు చలి బోనాలు తీయడం జరిగింది గ్రామంలో గ్రామస్తులంతా మంచిగా ఉండాలని గ్రామంలో పంటలు బాగా పండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి సంవత్సరం తీయడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దమనిషి మనుషులు బండ రమేష్ తోపాటు స్థానిక వార్డు సభ్యులు చెరుపల్లి సాగర్ అనంతభారతి యూత్ నాయకులు సిరిపల్లి సతీష్ బండ భరత్ చెరుపల్లి చంద్రం అనంత నర్సింలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## అమిరిశెట్టి శ్రావణి రాకేష్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన

## అమిరీ శెట్టి రాజలింగం తిరుపతి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 08(జనంసాక్షి) :** 12వ వార్డు నుండి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అమీరిశెట్టి శ్రావణి రాకేష్లను గెలిపించాలని ఆదివారం 12వ వార్డులో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించగా, ప్రచారంలో అమ్మిరి శెట్టి రాజలింగం తిరుపతి మద్దతు తెలిపి సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. 12వ అవార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే శ్రావణి రాకేష్లను దీవించి ఆశీర్వదించి భారి మెజార్టీ ఇవ్వా లని అమీరిశెట్టి ఓటర్లను వేడుకున్నారు. ప్రచారానికి భారీ స్పందన లభించింది.

# వీరిద్దరూ,మూడుసార్లు ఓటమి పాలయ్యారు

## ఈసారి ఒక్క అవకాశం ఇవ్వండి

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 08(జనంసాక్షి) :** ఈ మున్సి పల్ ఎన్నికల్లో 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గ రిగే శోభారాణి మూడుసార్లు ఓటమిపాలు కావడం జరిగిందని ఈసారి గ రిగే శోభారాణి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రజలు అడిగిన అభివృద్ధి పనులు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రశ్నించే తత్వం అలవర్చు కోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వార్డు ప్రజలను కోరారు. అంతేకాకుండా తొమ్మిదో వార్డులో పోటీ చేస్తున్న తొర్రికొండ ప్రభాకర్ కూడా మూడుసార్లు ఓటమి చవిచూశారని, ఈ ఎన్నికల్లో ప్రభాకర్ ను బలపరిచి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, తొమ్మిదో వార్డుకు నిధులు కేటాయించి వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని, శనివారం రాత్రి జరిగిన కార్నర్, ప్రచారంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 9వ వార్డు ప్రజలను కోరారు. కార్నర్ ప్రచార కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మేంగని శ్రీనివాస్ తో పాటు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజు ప్రదీప్ అనుభవం కలిగిన నాయకులు వీరిని గెలిపించండి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 08(జనంసాక్షి) :** చింతల రాజు ఉట్ల వరప్రదీప్ రాజకీయాలలో అనుభవం కలిగిన నాయకులు వీరిని గెలిపిస్తే అడిగినన్ని నిధులు ఇవ్వడమే కాకుండా మార్కండేయ కాలనీకి రాజు 100 ఇందిరమ్మ ఇండ్లు అడుగుతే నేను 200 ఇస్తానని, ఏడవ వార్డులో పోటీ చేస్తున్న ఉట్ల వరప్రదీప్ ఏడవవార్డులో అడిగిన అన్ని నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తానని శనివారం రాత్రి జరిగిన కార్నర్ మీటింగ్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. గతంలో వీరు కౌన్సిలర్ గా పోటీ చేసిన ఆరు ఎనిమిది వార్డులలో ప్రజలకు రేషన్ కార్డులు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ కల్పించడమే కాకుండా, సిసి రోడ్లు డ్రైనేజీలు కోట్లాది రూపాల అభివృద్ధి పనులు చేశారని, మరోసారి వీరిద్దరికీ అవకాశం కల్పిస్తే కోట్లాది రూపాయల నిధులను ఇచ్చి ఏడవ వార్డును 8వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని విజయ రమణారావు ఓటర్లకు తెలిపారు. 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి రాజు ప్రదీప్ లను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రజలను కోరారు. ప్రచారంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాకం సాయికిరణ్ ప్రజల మనసు నెరిగిన నాయకుడు

## సాయి కి ఓటు వేస్తే మీ విజ్జన్నకు వేసినట్టే

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్, 8(జనం సాక్షి): ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాకం సాయికిరణ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆరవ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ, ఇప్పటికే ఆరో వార్డులో దాదాపు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేశామని, బాకం సాయి కిరణ్ ప్రజల మనసు నెరిగిన సామాజిక సేవా తత్వం కలిగిన యువ,నాయకుడని, బాకం సాయి కిరణ్ను ఆశీర్వదించి చేతి గుర్తుకు,ఓటు వేస్తే విజ్జన్నకు వేసినట్లేనని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలంలో సన్న బియ్యం రేషన్ కార్డులు ఇందిరమ్మఇండ్లు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ తో పాటు గ్యాస్ సబ్సిడీ ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల కు నుంచి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గత బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుల్తానాబాద్ లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాన్ని వివిధ ప్రాంతాలకు తరలించారని ధ్వజమెత్తారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలను సుల్తానాబాద్ కు తిరిగి తీసుకురావడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ పై సవతి తల్లి చూపి ఏమాత్రం అభివృద్ధి చేయనిబి ర్ యస్ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని, ఎమ్మెల్యే విజయ రమణారావు ధ్వజమెత్తారు.బి ర్ యస్ పార్టీ కి ఓటు వేస్తే మురికి కాలువ లో పడవేసినట్లేనని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రానున్న మూడు సంవత్సరాల కాలంలో ఆరవ వార్డు సుందరంగా తీర్చిదిద్దుతానని, ఒక్క ఇంటికి కూడా సిసి రోడ్డు మంజూరు చేస్తానని, స్పష్టం చేశారు.గతబి ర్ యస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీల కరెంటు బకాయిలు ఉంటే కరెంట్ కట్ చేసి అక్రమ కేసులు బనాయించారని, దళిత బంధు ఇస్తానని ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఏ ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విజయ రమణారావు విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 60 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నానని, సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహం నుండి మసీదు, గట్టపల్లి రోడ్డు వరకు ఏడు కోట్ల 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ తో పాటు రెండు ఐర్లాండ్ ఏర్పాటు చేస్తున్నామని, పెద్ద చెరువు కట్టను 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండుగాతీర్చి దిద్దుతున్నానని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తున్నానని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో సుల్తానాబాద్ మున్సిపల్ లో ఉన్నటువంటి 15 వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి 100 కోట్ల నిధులు ఇస్తారని స్పష్టం చేశారు. భాకం సాయికి రణ్ అందరికీ సుపరిచితుడే నని, భాకం సాయికిరణ్ ను భారీ మెజార్టీతో గెలిపించి తీసుకురావాలని ఆరవ వార్డుప్రజలకు సూచించారు. ఆరవ వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్ మాట్లాడుతూ ఆరవ వార్డు అన్ని వర్గాల ప్రజలు ఈ ఎన్నికల్లో తనను దీవించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో చేతి గుర్తుపై ఓటు వేసి,గెలిపిస్తే జీవితాంతం వార్డు ప్రజలకు సేవ చేయడమే కాకుండా రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని భాకం సాయికిరణ్ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాశరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సమ్మయ్య కోట శ్రీనివాస్ న్యాతరి దేవేందర్ ఆరేపల్లి కిరణ్ ఆరేపల్లి సోహన్ రాజ్ ఆరెపల్లి మున్ను మామిడిపల్లి శ్రీకాంత్ తో పాటు కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆరెపల్లి పోచమ్మ ఆరేపల్లి సుందరమ్మ తో పాటు మహిళలు, యువకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

## బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**బోధన్, ఫిబ్రవరి 8 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పార్టీ లకు అతీతంగా అందించడం జరుగుతుందని, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిం చాలని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బోధన్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులు నిలబడిన వార్డులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల కోసం పాటుపడుతుందని అయితే పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంకు స్వస్తి పలికిన ప్రజలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ అభ్యర్థు లుగా నిలబడిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా యూరియా పంపిణి ప్రారంభం

**ఎడపల్లి, ఫిబ్రవరి 8 ( జనంసాక్షి ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ద్వారా ఆదివారం ఎడపల్లి మండలంలోని రైతులకు యూరియాను మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వర్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇకనుండి యూరియా కావాల్సిన రైతులు కేవలం యాప్ ద్వారానే తీసుకోవాలని ఆయన కోరారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా ఉండేందుకే ప్రభుత్వం యాప్ ద్వారా యూరియాను సరఫరా చేస్తుందనే విషయాన్ని రైతులు గమనించాలన్నారు. ఈ మేరకు మండలంలోని తానాకలాన్ సొసైటీలో యూరియాను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్. సి.హెచ్. సందీప్ కుమార్



**జనం సాక్షి రాయికల్ :**గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాట్లు చేసినట్లు డాక్టర్. సిహెచ్ సందీప్ కుమార్ అన్నారు. ఆదివారం రోజున రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో గణేష్ హాస్పిటల్ వారిఆధ్వర్యంలో డాక్టర్. సిహెచ్ సందీప్ కుమార్ మరియు డాక్టర్. నవీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్. సందీప్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. సందీప్ కుమార్ మాట్లాడుతూ... ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు తరచూ.. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు, వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. వైద్య సేవలు నిర్వహించిన సందర్భంగా వైద్యులకు గ్రామపం చాయతీ పాలకవర్గం తరపున వైద్యులకు సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ స్థానిక ఆర్.ఎం.పి వైద్యులు, గ్రామ సర్పంచి ఎంభారీ గౌతమి వెంకటేష్ ఉప సర్పంచ్ గురులింగం మఠం వినయ్, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి పల్లవి స్కూల్‌లో ఘనంగా మాస్టర్ చెఫ్ కార్యక్రమం



హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

## పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి

**పెద్దపల్లి,ఫిబ్రవరి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని (నిమ్మనపల్లి )పల్లవి స్కూల్ లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో "మాస్టర్ చెఫ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని వివిధ రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.పాల్గొన్న విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పలు రకాల వంటకాలు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు మరియు సృజనాత్మక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు జట్టు భావన ఈ కార్యక్రమం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ కార్యక్రమానికి సమాజంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు న్యాయనిర్ణేతలుగా విచ్చేశారు. వైద్యులు ఇతర విభాగాలకు చెందిన ప్రతినిధులు పిల్లలు తయారు చేసిన వంటకాలను రుచి చూసి ప్రశంసలు కురిపించారు. వారు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రవానికి స్కూల్ కరస్పాండెంట్ శోభా రాణి మరియు ప్రిన్సిపాల్ జరీనా ఖాన్, హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను మెచ్చుకుంటూ, భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మాస్టర్ చెఫ్ కార్యక్రమం విద్యార్థులకు కొత్త అనుభవాన్ని అందించడమే కాకుండా, వంటకళలో వారి ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అవినీతిరహిత పాలన అందిస్తాం

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూల్చివేతలు తప్ప చేసిందేమీ లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో మంథని ప్రజలకు ఎలాంటి కష్టాలు, ఇబ్బందులురాకుండా చూసుకున్నామని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినతర్వాత రెండేళ్ల కాలంలో ఏంత మార్పు జరిగిందో, ఎన్ని ఇండ్లను కూల్చివేశారో ఆలోచన చేయాలన్నారు. మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్తే కమీషన్‌లు, కరెప్షన్‌లు పెరిగిపోతాయని, సామాన్యుడిని నిలువుగా దోపిడి చేస్తారని ఆయన అన్నారు. మంథని సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని, గతంలో జరిగిన అభివృద్ధిని చూడాలని ఆయన అన్నారు. మంథని పట్టణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, తాము ఎల్లప్పుడు మంథని ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. మంథని మున్సిపాలిటీలో గులాబీజెండా ఎగురితే అవినీతి రహిత పాలన అందిస్తామని, ప్రతి అభ్యర్థి నీతినిజాయితీగా పాలన అందిస్తాడని అన్నారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధి, సమర్థవంతమైన పాలన కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని, అన్ని వార్డుల్లో అభ్యర్థుల విజయానికి అండగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**పెద్దపల్లి,ఫిబ్రవరి 08(జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ఉధృతమైంది, ఇందులో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహిం చారు. ఈ పర్యటనలో ఆయన 3వ వార్డు అభ్యర్థి మొలుగూరి కమల్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 10వ వార్డు అక్కపల్లి సుజాత-క్రాంతి కుమార్, 11వ వార్డు పూదరి అనూష-మహేందర్, 19వ వార్డు నల్లాల పద్మ,20వ వార్డు బండి రమ్యకృష్ణ, 22వ వార్డు ఉప్పు స్వరూప-రాజు, 25వ వార్డు బూత్కూరి జానవి, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 30వ వార్డు సాజిదా భానులతో పాటు ఇతర అభ్యర్థుల తరపున ఇంటింటికీ తిరుగుతూ,గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను భుజాన వేసుకుంటా నని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు,రూ.10 ఆరోగ్యశ్రీ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం,బస్సు డిపో, బైపాస్ రోడ్డు మరియు సన్న బియ్యం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయింపు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ,ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని,ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమ ంలో పలు గ్రామాల సర్పంచులు ,మాజీకౌన్సిలర్లు ,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీపిసిలో ఆరోగ్య మేళా నిర్వహణ

**గోదావరిఖని, జనంసాక్షి :**ఆరోగ్యం, ఫిట్నెస్, కుటుంబ శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో, ఎన్టిపిసి రామగుండం ఆదివారం ఎకో పార్క్ రోడ్డు ప్రతిపాదిత ఆరోగ్య పథంలో వెల్నెస్ మేళా (ఆరోగ్య మేళా)ను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత, డిఎంఎస్ అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత ప్రారంభించారు, తద్వారా సంపూర్ణ శ్రేయస్సుకు అంకితమైన ఉదయానికి ఒక అర్థవంతమైన ప్రారంభాన్ని అందించారు. ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ మేళాలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మరియు జుంబా సెషన్లు, ఫిట్నెస్ గేమ్లు, వెల్నెస్ స్టాల్స్, వీధి నాటకం, సంగీత ప్రదర్శనలు, పిల్లల కోసం పోస్టర్ల ప్రదర్శన, ఉత్సాహాన్నిచ్చే ఆరోగ్యకరమైన ఆహార కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి, ఇవి ఆకర్షణీయమైన రీతిలో ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించాయి. ఈ చొరవ ఆరోగ్యకరమైన శరీరం, సంతోషకరమైన మనస్సు, బలమైన సమాజాన్ని నిర్మించడంలో ఎన్టీపిసి రామగుండం నిబద్ధతను ప్రతిబింబించింది, సామూహిక శ్రేయస్సు.. ఐక్యత స్ఫూర్తిని ఇస్తుందన్నారు.



## గడపగడపకు ప్రచారం నిర్వహించిన 10వ వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పేర్క పూజ-సాగర్



**పెద్దపల్లి,ఫిబ్రవరి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పేర్క పూజ సాగర్. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లను ఒకసారి అవకాశం ఇస్తే వాడిని అభివృద్ధి బాటలో నడిపిస్తామని వార్డు ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. క్రమ సంఖ్య 3లో సింహం గుర్తుపై ఓటు వేయాలని వార్డు ప్రజలను ఓటు అభ్యర్థించారు.

## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డులో గుజ్జుల కుమార్ గెలుపే లక్ష్యం అంటున్న వార్డు ప్రజలు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డులో గుజ్జుల కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్న టీచర్స్ కాలనీ, సంతోష్ నగర్, గణేష్ నగర్ వార్డు ప్రజలు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని పెద్దపల్లి అభివృద్ధి జరగాలంటే పెద్దపల్లి సిహెచ్ విజయ రమణారావు తో అభివృద్ధి సాధ్యం అవుతుందని నమ్మకం ఉందన్నారు. గుజ్జుల కుమార్ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని నమ్మకం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు కూడా మా వార్డు ప్రజలకు కుమార్ గెలిస్తే వార్డును అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కాబట్టి గుజ్జుల కుమార్ విజయం కాయం అంటున్న పలు కాలనీవాసులు.

## అబాకస్ పోటీల్లో సాయి వైజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ



**సదా శివనగర్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి)** మండలంలోని విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు నిర్వహించిన అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు తరుణిక అబాకస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం పొందడం జరిగింది .అదేవిధంగా వేదిక్ మ్యాథ్స్ విభాగంలో సుదీప్నా రెడ్డి ,కసన దాస్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది వారిని, వారికి ట్రైనింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యం రవీందర్ రెడ్డి సార్ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ అభినందించడం జరిగింది.

## తెగిపడిన విద్యుత్ వైర్లు.. తప్పిన ప్రమాదం



**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి తాండ గ్రామంలో ఆదివారం ఉదయం సుమారు 7 గంటలకు రత్న్యా నాయక్ ఇంటి వద్ద విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. సుమారు రెండు గంటల తదనంతరం సాత్న్యా నాయక్, అమర్ సింగ్ ఇండ్ల సమీపంలో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఉదయం నుంచి కరెంటు నిలిచిపోవడంతో తాండ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణ నష్టం సంభవించి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహించారు. అలాగే తండాలో మూడు విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకొని పడిపోయే పరిస్థితిలో ఉన్నాయని, అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని సర్పంచ్ రవీందర్ తెలిపారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని, నూతన తీగలను ఏర్పాటు చేయాలని అన్నారు.

## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు

**జనం సాక్షి రాయికల్:**ఇటీవల జగిత్యాల జిల్లా వివేకానంద మినీ స్టేడియం లో జరిగిన జగిత్యాల నియోజకవర్గ స్థాయి సి ఎం కప్ పోటీల లో అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుచేందిన సిహెచ్.మనోజ్, టి. అనూష,పి. శిరీష, ఓ. శశి ప్రియా,షర్మిల, నితీష్,నవదీప్, జిశ్వంత్, ఎండి.సానా లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ పీడీ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. వీరిని గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో

# దూసుకుపోతున్న బీఆర్ఎస్

- గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి
- జీవన్ రెడ్డికి బ్రహ్మరథం పడు తున్న ఆర్మూర్ పట్టణ ప్రజలు





**ఆర్మూరు, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకు పోతోంది. బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆదివారం కూడా రోజంతా పలు వార్డుల్లో గడప గడపకు తిరిగి కారు' గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పని తీరుపట్ల అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి ఉన్న నేపథ్యంలో ఆర్మూర్ పట్టణ ప్రజలు జీవన్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు.మూడోసారి ఆర్మూర్ మునిసిపాలిటీని దక్కించుకొని బీఆర్ఎస్ సత్తా చాటాలన్న పట్టుదలతో ఉన్న జీవన్ రెడ్డి తన వ్యూహాలకు పదునుపెడుతూ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జీవన్ రెడ్డికి ప్రజల ఘన స్వాగతం పలుకుతున్నారు. పట్టణ ప్రజలతో మమేకమవుతూ జీవన్ రెడ్డి ప్రచారంలో ముందుకు సాగుతూ ప్రత్యర్థులకు ప్రత్యర్థులను హడలెత్తిస్తున్నారు.అన్ని వర్గాల ప్రజలు మేళతాళ్లాలతో పెద్ద ఎత్తున చేసిన స్వాగత ప్రదర్శన లలో మహిళలు నృత్యాలతో, యువకులు బైక్ ర్యాలీలతో పాల్గొంటుండటంతో ఆర్మూర్ పట్టణంలో గులాబీ గుబాళిస్తోంది . ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ 24వ వార్డ్ లో మట్టెల శ్రావణ్, 25వ వార్డ్ లో నిమ్మల పూజ జలందర్ యాదవ్, 27వ వార్డ్ లో సుంకరి సుజాతరమేష్, 6వ వార్డ్ లో పిట్టలకవిత రాజేందర్, 5వ వార్డ్ లో నక్క సునీత మహేష్ ,4వ వార్డ్ లో బాల సత్తెమ్మ గంగారం,26వ వార్డ్ లో సుంకరి రవి తదితర బీఆర్ఎస్ అభ్యర్థు లకు మద్దతుగా జీవన్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మొత్తం36 వార్డుల్లో గెలిచి ఆర్మూర్ మున్సిపాలిటీ? ప గులాబీ జెండా ఎగురేస్తామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదరించండి...అభివృద్ధి బాధ్యత బీఆర్ఎస్ పార్టీదే

- మంథని మాజీ శాసన సభ్యుడు పుట్ట మధుకర్
- 15వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి బుర్ర శశికళముత్యాలు గౌడ్‌ని గెలిపించండి

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :** ఈ నెల 11 జరుగుబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో 15వ డివిజన్ కార్పోరేటర్‌గా గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి బుర్ర శశికళముత్యాలుగౌడ్‌ని గెలిపించాలని మంథని మాజీ శాసన సభ్యుడు పుట్ట మధుకర్ ప్రజలను కోరారు. ఆదివారం టీబీజీకెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి 15వ డివిజన్ వెంకట్రావుపల్లిలో ఇంటింట విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాళ్లు 420 అబద్దాలు చెప్పి మోసం చేసి గద్దెనెక్కారని మరోసారి మోసపూరిత మాటలతో కార్పోరేషన్ ఎన్నికల్లో గెలిచెందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలపై ప్రజలకు వివరించారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నెతోపెట్టిన విద్యగా మారిందన్నారు. అబద్దపు రాజకీయాలు నాకు తెలువనని, మా తల్లిగారి స్పూర్తితో ప్రజలకు అండగా ఉంటూ ప్రజలకు సేవ చేయడమే నాకు తెలసున్నారు. వెంకట్రావుపల్లి గ్రామాన్ని ప్రజల అభిప్రాయం లేకుండా రామగుండం కార్పోరేషన్‌లో కలిసి ఉపాధి హామీ పథకాన్ని దూరం చేశారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారింటిల్లో ఒక్కటి కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బెదిరింపులు, పోలీసు అక్రమ కేసులు పెట్టి భయాందోళనలకు గురి చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్లు గడిచినా పరిశ్రమలను తీసుకరాలేకపోయారని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మరల ఓటేయ్యాలా? ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ వాళ్లని నిలదీయాలని పిలుపునిచ్చారు. నిత్యం మీ మధ్యనే ఉంటూ మీ సమస్యలపై కొట్లాడే బుర్ర శశికళ ముత్యాలుగౌడ్ కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌ని గెలిపిస్తేనే





సింగరేణి మెడల వంచి డివిజన్ సమస్యలకు శాశ్వత పరిష్కరం లభిస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీబీజీకెఎస్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్, పార్టీ శ్రేణులు రవీందర్, పూదరి సత్యనారాయణగౌడ్, కోంఢ్ర స్టాలీన్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పాటి రాజ్యం జయంతి వేడుకలు

**గంభీరావుపేట ఫిబ్రవరి0 8 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని పాటి రాజం జయంతి వేడుకలు ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు, ముందుగా పాటీ రాజ్యం విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతానికి పాటి రాజ్యం వన్నెతెచ్చినటువంటి తెలంగాణలోనే ఆయన అభిమానులకు ఈ ప్రాంతము ప్రజలందరికీ కూడా హృదయపూర్వక మైనటువంటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక వ్యక్తి ఎంత కాలం జీవించాలని కాదు ఏ విధంగా జీవించాడు ఆ జీవించిన గడ్డకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఏ విధంగా పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన అనే దాని మీదనే వ్యక్తిత్వం ఆధారపడి ఉంటుంది అని మహనీయుల యొక్క చరిత్ర దానివి ఆధారంగానే అందరు చర్చించుకుంటారు అని తెలిపారు. అనంతరం మా అనాథ వృద్ధాశ్రమంలో అనాథలకు పండ్ల పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్, పాటి రాజ్యం కుటుంబ సభ్యులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసెల చంద్రం,వార్డ్ మెంబర్ రాజనర్సు, కూర సురేష్, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా స్థాయి అబాకాస్ పోటీల్లో విజిడం స్కూల్ విద్యార్థుల ప్రతిభ..

**మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు అభినందనలు..**



**చిగురుమామిడి ఫిబ్రవరి8 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కల్యాణి గార్డెన్ లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి అబాకాస్ పోటీ పరీక్షల్లో భాగంగా చిగురుమామిడి మండలం,స్థానిక బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన 1వ తరగతి దీపిక మొదటి బహుమతి,3వ తరగతికి చెందిన సహస్ర 3వ బహుమతి, 4వ తరగతికి చెందిన దీపాన్విత మొదటి బహుమతిని గెలుపొందారని పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠాశాల ప్రధానోపాధ్యాయులు మోర సత్యనారాయణ తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దీనికి ఎంతగానో కృషి చేసిన గణిత బోధకులు శ్వేత మేడమ్,సౌజన్యను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడికి తీవ్ర గాయాలయి



**వీణవంక ఫిబ్రవరి 8 (జనం సాక్షి)** వీణవంక ట్రాక్టర్ బోల్తా పడి యువకుడికి తీవ్ర గాయాలయిన సంఘటన వీణవంక మండలంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో ట్రాక్టర్ ద్వారా మట్టి తరలిస్తుండగా క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి కనవేన కుమార్ (24) అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు స్పందించి 108 వాహనానికి సమాచారం అందించగా వాహనంలో ఈఎంటి ఐలవేణి కుమార స్వామి, పైలట్ చిలుమల దేవయ్య,ప్రాథమిక చికిత్స అందించి అత్యవసరంగా హుటాహుటిన జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు జమ్మికుంట నుండి వరంగల్ కి తరలించినట్లు సమాచారం.

## 12న సమ్మెను విజయవంతం చేయాలి -సింగరేణి జేఏసీ కార్మిక సంఘాల పిలుపు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తు ఈ నెల 12న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లనుందని తద్వార ఉద్యోగ అవకాశాలను కోల్పోతామన్నారు. 44 చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి బడా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పగించేందుకు చట్టాలను సవరిస్తుందన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపై వచ్చి సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సమ్మెలో సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని జయపద్రం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు వైవీ రావు, ఎల్. ప్రకాష్, జీ. రవీందర్, బేతి చంద్రయ్య, కొత్త సత్యనారాయణ రెడ్డి, నాచగోని దశరథమ్‌గౌడ్, ఉల్లి మొగిలి, బీ. అన్నారావు, ఆకుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.